

పెద్దశంకరంపేటలో మహిళలకు బతుకమ్మ చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కొల్చారం: సంగాయిపేటలో మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ, సర్పంచ్

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## సబ్బండ వర్గాల పండుగలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యత: నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట/కొల్చారం/చేగుంట/చిన్నశంకరంపేట/రామాయంపేట/అక్టోబర్6: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట పట్టణంలోని రైతు వేదికలో మహిళలకు బతుకమ్మ చీరలు అందజేయడంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల క్రీడా ప్రాంగణాలకు సీఎం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. మహిళల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందన్నారు. పండుగలను గౌరవ ప్రదంగా జరుపుకోవడానికి ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు అందజేస్తున్న చీరలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత క్రీడా రంగంలో రాణించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం యువకులకు అందజేస్తున్న కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా ప్రాంగణంలో యువకులు ఆడుకోవటానికి స్పోర్ట్స్ కిట్స్ అందజేయాలని ఉద్దేశంతో నేడు అన్ని క్రీడా ప్రాంగణాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, ఎంపీటీసీ వీణా సుభాశ్‌గౌడ్, తహసీల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫీకున్నీసా, ఆయా గ్రామాల సర్పంచులు రాములు, నరేశ్, విఠల్‌గౌడ్, పార్వతీ శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

☛ తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కొల్చారం వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సంగాయిపేట సర్పంచ్ మానస శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేటలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజలందరూ పండుగలను సంతోషం జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కానుకలను అందిస్తున్నారని పేర్కొన్నారు.



కర్నాల్‌పల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సంతోష్‌రెడ్డి



ఇబ్రహీంపూర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాములు



బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ యాదగిరి



బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ జ్యోతి

☛ తెలంగాణ సంస్కృతికి ప్రతీక పూల పండుగ బతుకమ్మను ఉత్సవంలా జరుపుకోవాలని ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరెలు అందింస్తున్నారని కర్నాల్‌పల్లి సర్పంచ్ గణపురం సంతోశ్‌రెడ్డి, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లి, నడిమితాండ, ఇబ్రహీంపూర్, నార్సింగి మండలం శేరిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ సర్పంచ్ దొరగోల్ల రాములు, ఉప సర్పంచ్ భూప తి, నాయకులు నాగలింగం, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

☛ మహిళల అభ్యున్నతి కోసం అన్ని రకాలుగా చేయూతనందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని సర్పంచ్ బందెల్ల జ్యోతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జంగరాయిలో మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా సామగ్రిని పంపిణీ ఆమె చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు కానుకగా ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలు అందిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

☛ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఆరో వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి సూచించారు. రామాయంపేట మున్సిపల్‌లోని ఆరవ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ఆడపడుతులకు బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరెలను శుక్రవారం వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి, ఆర్‌పీ స్వాతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



కార్యకర్త మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మ

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

మెదక్ అర్బన్, అక్టోబర్ 6: హవేళీఘనపూర్ మండల పరిధిలోని నాగపూర్‌కి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త సిద్దిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శుక్రవారం మృతుడి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



పంట రుణమాఫీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో సతీశ్

## పంట రుణమాఫీపై అవగాహన

నిజాంపేట, అక్టోబర్ 6: మండలంలోని కల్వకుంట రైతువేదికలో క్లస్టర్ పరిధి రైతులకు శుక్రవారం మండల ఏవో సతీశ్ పంట రుణమాఫీ, పంట లోన్ రెన్యువల్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో సతీశ్ మాట్లాడుతూ పంట రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతున్నదని, రుణమాఫీ పొందిన వారు తమ లోన్‌ను రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు పంట రుణమాఫీపై సందేహాలు ఉంటే బ్యాంక్ అధికారులు లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, కిష్టయ్య తదితరులు ఉన్నారు.



పంచాయతీ బిల్డింగ్‌ను పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

## పనుల్లో నాణ్యతను పాటించాలి

రామాయంపేట, అక్టోబర్ 6: ప్రభుత్వ కార్యాలయాల పనులను నాణ్యతతో చేయాలని, నాణ్యత లేకుంటే బిల్లులు రావని రామాయంపేట ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. శుక్రవారం సుతారిపల్లిలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న పంచాయతీ భవనాన్ని, నర్సరీలను ఆమె పరిశీలించారు. కాంట్రాక్టర్లు నాణ్యతగా పనులను చేపట్టాలని, నర్సరీలలోని మొక్కలు లెక్కలతో ఉండాలని లెక్కలు తేడా రావొద్దని, ప్రతి మొక్క ఎదిగేలా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శి పద్మ, సర్పంచ్ సంధ్య, ఉమామహేశ్వర్ తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల చేగుంట మండల అధ్యక్షుడిగా నాగరాజు



వరంటి నాగరాజు

చేగుంట, అక్టోబర్6 : చేగుంట మండల తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వరంటి నాగరాజు, ప్రధానకార్యదర్శిగా తాళ్ల రాజేశ్వర్ ఎన్నికయ్యారు. చేగుంటలోని విశ్రాంత కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు ఆరందయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా వరంటి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల రాజేశ్వర్, సహాయ అధ్యక్షుడిగా మాణిక్యం, కోశాధికారిగా మహిపాల్‌రెడ్డి, జాయింట్ కార్యదర్శిగా సత్యనారాయణ, ఈసీ సభ్యులుగా నర్సింహులు,యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో 'మాక్ పోలింగ్'

నర్సాపూర్, అక్టోబర్6: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణపై 'మాక్ పోలింగ్' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు ప్రణీల్, రాజేశ్వర్, జ్యోత్స్న, శ్రీహరి, మాధవి, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కొల్చారం, అక్టోబర్ 6: అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, అడవులను నరికి అనర్థాలు తెచ్చుకొవద్దని కౌడిపల్లి ఫారెస్టు రేంజ్ అధికారి మనోజ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని వసురాం తండాలో శుక్రవారం 'అటవీ భూముల పరిరక్షణ'పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో గిరిజనులు సాగు చేస్తున్న భూములకు అటవీ హక్కులు ఇవ్వడం జరిగిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు అటవీ భూముల పరిరక్షణ, అటవీహక్కులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కొంతమంది అపోహలకు పోయి అడవులను నరుకుతున్నారని, దాంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లంబాడి మోతి పాండునాయక్, ఉప సర్పంచ్ వినోద్ నాయక్, తహసీల్దార్ మహ్మద్ గఫార్ మియా, ఎస్సై మహ్మద్ గౌస్, సెక్షన్ ఆఫీసర్లు శ్రీహరి, జలీల్, బీట్ ఆఫీసర్లు, రైతులు పాల్గొన్నారు.



కొల్చారం: వసురాంతండాలో మాట్లాడుతున్న ఫారెస్టు రేంజ్ అధికారి మనోజ్‌కుమార్

## మన సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ

శివ్వంపేట, అక్టోబర్ 6:మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరెలను చిన్నగొట్టిముక్ల గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ బాలమణీనరేందర్‌తో కలిసి అందజేశారు. సీఎం కేసీఆర్ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు అందజేయడం మన సంస్కృతికి నిదర్శనమని గుర్తుచేశారు. అనంతరం యువకులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ హరికృష్ణ, గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీధర్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీఓ భారతి, ఎంఈఓ బుచ్యానాయక్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు లావణ్యామాధవరెడ్డి, వెల్దుర్తి జడ్పీటీసీ రమేశ్, ఎంపీటీసీ దశరథ పాల్గొన్నారు.



## వధువుకు పుస్తెమట్టెలు అందజేత

చేగుంట, అక్టోబర్ 6: నిరుపేద వధువుకు చందాయిపేట సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ పుస్తెమట్టెలు అందజేశారు. చేగుంట మండలపరిధిలోని చందాయిపేటకి చెందిన దొబ్బల బాలమణి కిష్టయ్యల కూతురు కరుణ వివాహానికి శుక్రవారం సర్పంచ్ పుస్తెమట్టెలు అందించి చేయూతను అందించి ఆదుకున్నారు.